




# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

ఆదివారం 15 జూన్ 2025


# ముఖ్యమంత్రి కలిసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన గాలి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గాలి అనిల్ కుమార్ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి గాలి అనిల్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు.



# ఈనెల 17న మెదక్ లో బీసీల రౌండ్ టేబుల్ సమావేశం

- ✦ యునైటెడ్ పూలే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నేతృత్వంలో సమావేశం
- ✦ ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కవిత హాజరు
- ✦ హక్కుల సాధనకై బీసీలు సంఘటిత ఉద్యమాలకు సిద్ధం
- ✦ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి : ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్



మిగతా 5లో

# ఇచ్చింది గోరంత, తవ్వింది కొండంత!

◆ వెంకటయ్య చెరువులో భారీగా అక్రమ మట్టితవ్వకాలు ◆ అధికారులు నిస్సహాయులా?





మిగతా 8లో

# పచ్చదనం కోసం పాదం ముందుకేయండి

- ✦ మొక్కలు మన భవిష్యత్తు రక్షకులు
- ✦ నాటుదాం మొక్కలు... పెంచుదాం ప్రకృతిని : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



మిగతా 4లో

# 45 సార్లు రక్తదానం చేసిన రిటైర్డ్ ఎంఈఓ అంజయ్య

◆ ప్రతిభావంతుడైన సేవాభావి ఆదర్శంగా నిలుస్తున్న శిక్షణాధికారి.

సదాశివపేట,మేజర్ న్యూస్: రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చు అనే నినాదాన్ని జీవిత సత్యంగా మార్చిన వ్యక్తి సదాశివపేటకు చెందిన రిటైర్డ్ ఎంఈఓ అంజయ్య. ఇప్పటివరకు 45 సార్లు రక్తదానం చేసి ఎంతో మందికి ప్రాణదాతగా నిలిచారు.

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం తన అలవాటుగా మారిందన్నారు. "350 మిల్లీలీటర్ల రక్తం ఇవ్వడం వల్ల శరీరానికి ఎలాంటి హానీ ఉండదు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి," అని సూచించారు.

సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలన్న సందేశాన్ని అంజయ్య



తన జీవితంతోనే సూచిస్తున్నారు. ఆయన సేవా దృక్పథం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# అంత్య క్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన ఏడుపాయల మాజీ డైరెక్టర్ గౌరీ శంకర్ ఆర్టీసీ ఎంప్లాయ్ సిద్ధిరాములు తల్లి నంగునూరి బాలమణి అనారోగ్యంతో గత కొన్ని రోజులు బాధపడుతూ మరణించడం జరిగింది. శనివారం రోజున బాధ్యత కుటుంబాలను పరామర్శించి అంతక్రియల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొల్చారం మండల జడ్పిటిసి సంతోష్ మేఘమాల మాజీ సర్పంచ్ యాదవ్ గౌడ్ చిట్యాల యాదయ్య తాజా మాజీ సర్పంచ్ కొల్చారం రాజా గౌడ్ కొల్చారం మండలం యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు బి బట్ట యాదగిరి ఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం గుండెపోటు తో మరణించిన దాది వెంకటనారాయణపొత్తంశెట్టిపల్లి


గ్రామానికి చెందిన దది వెంకట్ నారాయణ కుటుంబాన్ని పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి .

# ఇందిరమ్మ గృహాలు నిరుపేదల పాలిటి వరం

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంతో ప్రత్యక్షంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమాన్ని పంచాయతి కార్యదర్శి శ్రీదేవి మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాల పత్రాలను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాలు ప్రతి నిరుపేదకు వరం లాంటిదని నిరుపేదలకు ఎంతో ఉపయోగపడే కార్యక్రమాన్ని మా ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టినందుకు వారి ప్రత్యేక ధన్యవాదాలు పాలాభిషేకం చేసి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీకి అందరం కూడా అండగా ఉంటామని సందర్భంగా తెలియడం జరిగింది ఈ కార్యక్రమంలో వరిగుత్తం గ్రామ సెక్రటరీ శ్రీదేవి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఉ


పాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగిపేట విట్టల్ గౌడ్ అచ్చనపల్లి శ్రీరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.

## నూతన తహసిల్దార్ కు సన్మానించిన తిరుమల శ్రీకాంత్

## ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా తహసిల్దార్ ఆశాజ్యోతి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ మండలానికి తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ ఆశాజ్యోతి ని శనివారం నాడు జంబ్గి (కె) గ్రామ మాజీ సర్పంచ్ తిరుమల పార్వతి శ్రీకాంత్ శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు..ఈ సందర్భంగా తహశీల్దార్ ఆశాజ్యోతి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకొని, వాటి పరిష్కారానికి న్యాయమైన నిర్ణయాలు తీసుకోవడమే నా ప్రథమ కర్తవ్యమని అన్నారు. వృద్ధులు, సామాన్యులు, బలహీన వర్గాలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు. ఈయొక్క కార్యక్రమంలో కర్చల్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూవ నాయకుడు శివకుమార్,పట్లోళ్ల శేఖర్ పాల్గొని నూతన తహసిల్దార్ శుభాకాంక్షలు తెలిపారు.

# లయన్స్ క్లబ్ స్నేహ బంధు అధ్యక్షునిగా వి. దామోదర్ రావు



రామాయంపేట మేజర్ న్యూస్ :లయన్స్ క్లబ్ రామాయంపేట స్నేహ బంధు నూతన కార్యవర్గం అధ్యక్షులుగా వి. దామోదర్ రావు ఎన్నికయ్యారు.శుక్రవారం రాత్రి స్థానిక ప్రగతి రిసార్ట్ లో జరిగిన పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉపాధ్యక్షులు పి. శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి ఎం. దీప్ చంద్, కోశాధికారి బి. బాలరాజు, సహాయ కార్యదర్శి ఎం. రామరాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి జిల్లా 320డి గవర్నర్ లయన్ నాగేష్ పంపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2025-26 సంవత్సర కాలానికి ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు రెండవ జిల్లా గవర్నర్ లయన్ డి. నరసింహరాజు ప్రమాణం చేయించారు. మొదటి జిల్లా గవర్నర్ విజయలక్ష్మి, మాజీ గవర్నర్ డా. టీవీపీ చారీ, జిల్లా రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా తదితర ప్రముఖులు హాజరై, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సంజయ్ గుప్తా ఆరుగురు కొత్త సభ్యులకు క్లబ్ సభ్యత్వం అందజేసి, వారితో ప్రమాణం చేయించారు. లయన్స్ క్లబ్ రామాయంపేట 'స్నేహ బంధు' సామాజిక సేవల్లో చురుగ్గా పాల్గొంటూ, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తోందని నాగేష్ పంపాటి ప్రశంసించారు. నూతన కార్యవర్గం క్లబ్ లక్ష్యాలను మరింత సమర్థవంతంగా నెరవేరుస్తుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గురవయ్య, జగన్నాథరావు, జి. కృష్ణ మూర్తి, సాగర్, శ్రీనివాసరావు, జి. వెంకటేశం, పిట్ట శ్రీనివాస్, పిట్ట సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తులకు ఆహ్వానం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్టు కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య పేర్కొన్నాడు. 2025-26 విద్యాసంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలోని హకీంపేట, కరీంనగర్,ఆదిలాబాద్లలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్ లలో నాలుగవ తరగతిలో అడ్మిషన్ పొందుటకు 2024-25 విద్యాసంవత్సరంలో 3వ,తరగతి పూర్తి చేసిన బాలబాలికల నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులు కోరుతున్నట్టు తెలిపారు.ప్రతి స్కూల్ లో నాలుగవ తరగతి లో బాలికలకు 20 సీట్లు,బాలురకు 20 సీట్ల చొప్పున ఉన్నట్టు తెలిపాడు. ధరఖాస్తుదారులు 2025-26 విద్యాసంవత్సరం లో ప్రభుత్వ పాఠశాలలో లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 4వ తరగతి చదువుచుండవలెనన్నారు.పుట్టిన తేది 1.9.2016 నుండి 31.8.2017 వరకు ఉండవలెనని తెలిపారు.దరఖాస్తులను 15 లోపు ఆన్లైన్లో చేసుకోవాలన్నారు.16 నుంచి ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.

## భక్తుల కోసం బెంచ్‌లు

### : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : భక్తులకు విశ్రాంతి కల్పించేందుకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవా కార్యక్రమం చేపట్టింది. భాగ్యనగరంలో అనేక దేవాలయాల్లో భక్తుల సౌకర్యార్థం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బెంచ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో 'డాన్ టు డస్క్' సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరికృష్ణ గారు, బొజ్జ మధుసూదన్ గారు హాజరయ్యారు. వాసవి క్లబ్‌కు చెందిన సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో భక్తులు విశ్రాంతిగా కూర్చునేందుకు కావలసిన బెంచ్‌లను ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "భక్తుల సౌకర్యార్థం వాసవి క్లబ్ చేసిన ఈ చర్య అభినందనీయం. తమ స్వామివారి ఆలయానికి ముందుకొచ్చిన వాసవి క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు" తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

## : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట్ మండల కేంద్రం కి చెందిన కాజా భాను అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టి మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి స్థానిక నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందజేశారు కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, నాగరాజు యూత్ మండల అధ్యక్షుడు మావురం రాజు మండల ఉపాధ్యక్షుడు ఎల్ రాములు మాజీ వార్డ్ మెంబర్ తిరుమల గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మల్లేశం మోహన్ రెడ్డి ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

# పట్లోళ్ల సంగమేశ్వర్‌కు ఘన సన్మానం


### – తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియామకానంతరం లింగబలిజ సంఘం సత్కారం

సంగారెడ్డి మేజర్ న్యూస్ : వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో శనివారం నాడు రాష్ట్ర అధ్యక్షులు గౌ. పట్లోళ్ల సంగమేశ్వర్ కు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రుద్రారం సమీపంలోని గణేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం సంగారెడ్డిలోని లింగబలిజ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నాయకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్ , గౌరవ అధ్యక్షులు ధనంజయ , కోశాధికారి గోవురాజు, ఉపకోశాధికారి శివకుమార్, ఉపాధ్యక్షులు రాజేశ్వర స్వామి, సంగిశెట్టి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ మండలాల నుంచి విచ్చేసిన లింగబలిజ బంధువులు, రాయికోడు సంఘం అధ్యక్షుడు పవన్ కుమార్ , ఝూరాసంఘం కేతకి సంగమేశ్వర ఆలయ అధ్యక్షుడు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి వినయ్ గౌడ్, రాష్ట్ర సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. సంగమేశ్వర్ తనను విశ్వసించి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ హైకమాండ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ,"సమాజ అభివృద్ధిలో తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తాను" అని హామీ ఇచ్చారు.



# కాంగ్రెస్ పార్టీ తో సామాజిక న్యాయం

సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి.....సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువైందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంత్రివర్గ విస్తరణతో పాటు టీపీసీసీ కమిటీల్లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణతో పాటు టీపీసీసీ కమిటీలో అందరికీ సమ ప్రాధాన్యత కల్పించారని కొనియాడారు. రెండో విడతలో ఇచ్చిన మూడు మంత్రి పదవులు ఒకటి బీసీలలో అత్యదికులైన ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు రెండు దళితులకు కేటాయించడాన్ని ఆయన స్వాగతించారు. బహుజనులతో పాటు యావత్ తెలంగాణ సమాజమంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. యావత్ తెలంగాణ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధితోపాటు సమన్యాయాన్ని విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.



## రామేశ్వరంబండలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు
## – అన్నదాతలకు అవగాహన కార్యక్రమాలు



పటాన్ చెరు మేజర్ న్యూస్....పటాన్ చెరు మండలం రామేశ్వరంబండ గ్రామంలో శనివారం రైతు ముంగట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిజెటిఏయూ) ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ డి.రాధిక, డాక్టర్ ఈ.షరీన్ హిమబిందు, ఏఎస్ కే శివ కుమార్, పంచాయతీ సెక్రటరీ జ్యోతి, మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి, మాజీ ఎంపిటిసి అంతిరెడ్డిగారి అంతిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామ రైతులకు పంటల పైన అవగాహన కల్పించారు. యూరియా వాడకం, తగ్గించడం, రసాయన ఎరువులను ఉపయోగించడం, తగ్గించడం, సేంద్రియ ఎరువుల వాడకం, పెంచడం, సాగు నీటిని ఆదా చేయడం, రసీదులను భద్రపరచడం, చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని రక్షించడం, పంట మార్పిడి పాటించడం వంటి అంశాలపైన రైతులకు అవగాహన కల్పించారు. రైతులు అడిగిన పలు సమస్యలను వారు పరిష్కార మార్గం చూపించారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరంబండ గ్రామస్తులు అంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, రాము, హిబ్బు, అర్జున్, నవీన్, ఎం.శ్రీనివాస్, బీ.మల్లేష్, జనార్ధన్, మన్నె సురేష్, మన్నె గోవర్ధన్, మన్య లక్ష్మణ్, కే.శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# “చేపల వేటకు వెళ్లిన విద్యార్థి మృతి...

అల్లాదుర్గం మేజర్ న్యూస్ : చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడి విద్యార్థి మృతి చెందిన ఘటన అల్లాదుర్గం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం. గ్రామానికి చెందిన ఘనపురం సతీష్ (14) కూకట్పల్లి లో 8వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం ఉదయం తన తోటి స్నేహితుడితో కలిసి గ్రామ సమీపంలోని రేలకుంటలో చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారీ కుంటలో మునిగి మృతి చెందాడు. అతనితో వెళ్లిన స్నేహితులు గుర్తించి గ్రామస్తులకు తెలిపారు. కుంట నుంచి సతీష్ మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి



సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

## బోనాల ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండలం దామరచెరువు గ్రామంలో శ్రీ మైసమ్మ తల్లి మరియు పోచమ్మ తల్లి వారి బోనాల పండగ ఉత్సవంలో శనివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆశీస్సులు తీసుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని అమ్మవారిని కోరుకున్న ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ ఆత్మ చైర్మన్ దిలీప్ కుమార్, మాజీ సర్పంచులు మల్లేశం, ఈశ్వర్, మాజీ ఉపసర్పంచ్ సంగయ్య, నాయకులు సాయిలు, సంతోష్ గంగారం, సంగయ్య, గోవింద్, సంగమేశ్వర్ యాదగిరి, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారంలో కొనసాగుతున్న ప్రణాళికా కార్యక్రమాలు
## వీధి కుక్కల బెడదను పరిష్కరించిన అధికారులు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. పరిశుభ్రత ఆరోగ్యం అంశాలపై కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు గడ్డి మొక్కలను జెసిబి తో తొలగింప చేశారు. కాలనీల రోడ్లను శుభ్రం చేయించి చెత్తాచెదారాన్ని తీసి వేయించారు. కుక్కల బెడదను అరికట్టేందుకు యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్కు వీధి కుక్కలను తరలించేలా చర్యలు తీసుకున్నారు. ప్రణాళిక కార్యక్రమాలను సమ–ర్థవంతంగా నిర్వహించేలా ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలన్నారు. బొల్లారం శుభ్రమైన మున్సిపాలిటీగా తయారు చేసేందుకు సహకరించాలన్నారు.



కార్యక్రమంలో ఆర్వో నర్సింలు, సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ
## - వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవలు విస్తృతం చేస్తాం
## - వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్



గజ్వేల్, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్, వాసవి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గోవుకు పూజలు నిర్వహించి, అనంతరం నిరుపేదలకు గొడుగులు, గృహ నిర్మాణ కార్మికులకు సామాగ్రి ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ.. మానవసేవే మాధవ సేవ అని వాసవి క్లబ్ సభ్యుల సహకారంతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా డాన్ టు డస్క్ అనే ప్రోగ్రాం ద్వారా నిరుపేదలకు అండగా ఉండాలని అనే సంకల్పంతో ఉచిత దయాబెటిక్ క్యాంప్, ఉచితంగా సిమెంట్ బెంచీల పంపిణీ, రైతులకు తట్ట పారా, మహిళ వ్యాపారస్తులకు గొడుగులు, తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని రాబోయే కాలంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవలను విస్తృత పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, రేగురి హనుమంతరావు, వేణు, పుల్లూరి శంకర్, హరి కిరణ్, గంగిశెట్టి వెంకటేశం, భద్రయ్య, సిద్ధి నవీన్, కైలాస్ ప్రశాంత్, ఉమేష్, బుద్ద శంకరయ్య, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

LOST OF DOCUMENT

I SESHAGIRI RAO DIGUMARTHI S/O DIGUMARTHI VENKATESH-WARA RAO. aged about: 70, Occ: Business R/o Serilingam-pally, Rangareddy Dist, Telangan-a. I lost my Original Original Registration Agreement Docum-ents (sale dead and link docu-ments) 1256/10, 2998/08, 1828/1998 Total 1 acre 10 guntas Located in Machepelly Village of Kondapur mandal, Sangareddy Dist while proceeding from Machapally village to Kondapur vil-lage & Mandal on 09-062025. If any one found please contact us

Cell: 9000758661

# సమాన హక్కులకు శ్రీకారం చుట్టిన సీఎం

◆ బీసీల ఆశయాలను నెరవేర్చిన నాయకుడు

◆ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన నీలం మధు ముదిరాజ్



పటాన్ చేరు మేజర్ న్యూస్: సామాజిక న్యాయం మరోసారి రుజువైందని, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ క్యాండేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీ హక్కులకు నీతి మూర్తి ,అని సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ హక్కులకు న్యాయం జరిపిన వేల చారిత్రాత్మక నిర్ణయం, తొలిసారిగా బీసీ వర్గానికి పెద్దపీట వేయడం ప్రభుత్వ విత దృష్టికి నిదర్శనం అని అన్నారు. అన్ని వర్గాల ప్రాతినిధ్యం కోసం తీసుకున్న ఈ నిర్ణయం, ప్రజాస్వామ్య విలువల పట్ల నిబద్ధతను, చూపుతుంది, అని ఆయన తెలిపారు. మంత్రి పదవి ద్వారా బీసీ వర్గానికి రాజకీయంగా గొప్ప గుర్తింపు లభిస్తుంది ,అని అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కలిసి సీఎం రేవంత్ రెడ్డి-కి పుష్పగుచ్చం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు.

## సంగారెడ్డి బైపాస్ రోడ్డు విస్తరణకు బ్రేక్...?

◆ రోడ్డు ఇరువైపులా మార్కింగ్ పూర్తయ్యింది కానీ పనులన్నీ ఆగిపోయాయ్.

◆ కలెక్టరును కలవబోతున్న కాలనీ వాసులు ◆ ప్రమాదకరంగా మారిన ట్రాఫిక్ రాజకీయాలకే ప్రాధాన్యత?



సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి బైపాస్ ప్రజల ఎదురు చూపులు ఎప్పటికీ ఫలించవా? ప్రభుత్వ అతిథి గృహం నుంచి బసవేశ్వర విగ్రహం వరకు బైపాస్ రహదారి విస్తరణ కోసం ఏకంగా రూ.12 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మంత్రి దామోదర రాజనర్సింహ చేతులమీదుగా వైభవంగా శంకుస్థాపన కూడా జరిగింది. కానీ నెల దాటినా మట్టి తవ్వకమూ లేకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బైపాస్ రోడ్డుకు ఇరువైపులా స్పష్టంగా మార్కింగ్ చేశారు. కానీ పని మొదలు కాలేదు. "మేము వేచి చూస్తున్నది అభివృద్ధికోసం, కానీ నేతలు చూస్తున్నారేమో ఎన్నికల కోసం," అని ఒక కాలనీవాసి ఆవేదన వ్యక్తం చేశారు.

**ఒకటే ప్రశ్న – కాలయాపన ఎందుకు?**

శంకుస్థాపన జరిగి నెల గడిచినా పనులు మొదలవకపోవడం అనుమానాలకు తావిస్తోంది. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రోడ్డుపనులు నిలిపేశారనే వార్తలు విన్నవినే వినిపిస్తున్నాయి. "ఇది నిజమైతే అధికార పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారు" అని కొందరు స్థానికులు హెచ్చరిస్తున్నారు.

**ప్రజల శ్వాస నిలిచిన రహదారి**

రోజూ ఈ రహదారిలో తీవ్ర ట్రాఫిక్ జాం. పిల్లలు పాఠశాలలకు, ఉద్యోగులు ఆఫీసులకు వెళ్లేందుకు గంటల తరబడి వేచి చూసే పరిస్థితి. "పని ఆలస్యం వల్ల మాకు ఆర్థిక, భౌతిక ఇబ్బందులు తప్పడం లేదు" అని వృద్ధులు, మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వం పని తనదే కావాలి**

"ఎవరి మాటలు వినకుండా ప్రభుత్వం ముందుకు సాగాలి. అభివృద్ధికి రాజకీయ అడ్డంకులు తగలకూడదు" అని వాసులు కోరుతున్నారు. కొత్తగా వచ్చిన కలెక్టర్కు తమ గోడును వినిపించేందుకు సిద్ధమవుతున్నారు.

# పచ్చదనం కోసం పాదం ముందుకేయండి

✦ మొక్కలు మన భవిష్యత్తు రక్షకులు

✦ నాటుదాం మొక్కలు... పెంచుదాం ప్రకృతిని : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ పట్టణ పరిధిలో ఘనంగా వనమోత్సవం, శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అమీన్పూర్ లో పర్యటించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన విశాలమైన వాతావరణం అందించాలని ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన, అవసరం మన బాధ్యత ఉండాలి అని ఆయన తెలిపారు.

మొక్కలు గాలి మానితం చేస్తాయి, కార్బన్ డై ఆక్సైడ్ ను తగ్గించి, ఆక్సిజన్ ను విడుదల చేస్తాయి, వర్షాలు సాధారణంగా పడేందుకు సహకరిస్తాయి, వేడి తగ్గుతుంది. వాతావరణం చల్లబడుతుంది. నీటినిలువకు సహాయం, వర్షపు నీటిని భూమిలోకి చొప్పించేందుకు మొక్కలు సహాయపడతాయి, అలాగే మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీలో ఏర్పాటు చేస్తున్న శివాలయాన్ని ఆయన సందర్శించారు. సొంత నిధులతో నిర్మిస్తున్న శివాలయాన్ని ఆయన ప్రత్యేకించి పరిశీలించారు. కాలనీ రిటైర్డ్ ఉద్యోగుల్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## అభివృద్ధి మంత్రి దామోదర రాజనర్సింహ తోనే సాధ్యం

- రేగోడు- మర్పల్లి మధ్యన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

- యువత ఉపాధి కోసం మినీ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలి

: మాజీ జెడ్పిటిసి యాదగిరి



రేగోడు మేజర్ న్యూస్: అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ మంత్రి దామోదర రాజనర్సింహ తోనే సాధ్యం అని రేగోడు మండల మాజీ జెడ్పిటిసి యాదగిరి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రేగోడు- మర్పల్లి మధ్యన ఉన్న బ్రిడ్జి నిర్మానాన్ని చేపట్టాలన్నారు. పాఠశాలలలో మౌలిక వసతులు ఏర్పాటు చేసి కాళీ ఉపాధ్యాయల పోస్టులు భర్తీ చేయాలని తెలిపారు. యువత ఉపాధి కోసం ప్రభుత్వ ఖాళీ స్థలంలో మినీ ఇండస్ట్రీని ఏర్పాటు చేసి యువతకు చేయూత ఇచ్చి ఆదుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల హామీలు భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పథకాలు మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ ,రైతు భరోసా వంటి ఎన్నో పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని మిగిలిన హామీ పథకాలు కూడా స్థానిక ఎన్నికలలోపు ప్రభుత్వం అమలు చేస్తే మండలంలోని 18 గ్రామపంచాయతీలో సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీకి కైవసం అవుతాయని, యువతకు, కార్యకర్తలకు కలుపుకొని వెళ్లి చేయూత అందించాలని మాజీ జడ్పిటిసి పేర్కొన్నారు.

## పలువురు కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండలం మాసాన్ పల్లి గ్రామానికి చెందిన మంగలి అంజయ్య మరియు ఎంబరి హనుమన్లు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అలాగే నిజాంపేట్ మండల్ రామ్ రెడ్డి పేట గ్రామానికి చెందిన కుమ్మరి నర్సింలు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి శనివారం వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దిలీప్ కుమార్ మాజీ సర్పంచ్ ఈశ్వర్, నాయకులు జనార్దన్ రెడ్డి అశోక్, మొగులానా, అంజయ్య, శివరాములు సిద్దు, సంగయ్య, అనంత గౌడ్, సాయిలు మాజీ మండల పార్టీ అధ్యక్షులు నారాయణరావు మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, నాయకులు సాయి గోండ, కుమ్మరి సుధాకర్, అంజిరెడ్డి, పోచయ్య చిన్న సాయి గోండ, వెంకటేశం, బాలయ్య ఆగంగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కన్నపేటలో యోగ ప్రోటోకాల్ పై

### అవగాహన శిక్షణ కార్యక్రమం





రామాయంపేట మేజర్ న్యూస్ : ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న యోగ శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో యోగ ప్రోటోకాల్ పై అవగాహన మరియు శిక్షణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి యోగ విద్యను బహుమతిగా ఇచ్చిన ఘనత భారత దేశానికే సొంతం అన్నారు. గ్రామ గ్రామాన యోగాను విస్తరించి ప్రజలకు యోగ గొప్పదనం తెలపడం ఆయుష్ శాఖ ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సరితాదేవి, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పేదల ఇండ్లు కూలిస్తే ప్రజల ఆయన కుర్చీని కూల్చివేశారు : బాధితుడు ప్రశాంత్



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చాప్ట.కె గ్రామనికి చెందిన ప్రశాంత్ పాటిల్ ఇల్లును గత టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దౌర్జన్యంగా అప్పట్లో అధికారులను బెదిరించి తప్పుడు రిపోర్టులను ఇప్పించి నిర్మాణం పూర్తయిన ఇల్లును కూల గొట్టినటువంటి సంఘటనలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత వారు ప్రత్యేక చొరవ తీసుకొని ఎంతో శ్రమించి తరువాత అదే స్థలంలో మళ్ళీ ఇల్లు నిర్మించుకోవడానికి జిల్లా స్థాయి అధికారులతో పూర్తి స్థాయిలో విచారణ జరిపించి న్యాయబద్ధంగా ఇంటి నిర్మాణం అనుమతి ఇప్పించి న్యాయం చేకూర్చినందుకు శనివారం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కి మరియు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డి ని కలిసి మీ సాకారంతో మళ్ళీ ఇంటిని నిర్మించూకోవడానికి సహాయం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు న్యాయం గెలిచింది నారాయ-ణఖేడ్ నియోజకవర్గంలో పేద ప్రజల ఇళ్లను అన్యాయంగా కూల్చేసిన గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి దుర్మార్గ పాలనలో అధికార దుర్వినియోగం చేసి,అక్రమాలకు కబ్జాలకు చక్రవర్తి గుండాయజం చేసి పేద ప్రజలకు చిత్ర హింసలకు గురిచేసిన అతని ఆగడాలపై, దౌర్జన్యాహింసలకు అన్యాయానికి చెంపపెట్టు అనంతరం ప్రశాంత్ పాటిల్ గారు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలో చప్టా (%ఎ%) గ్రామంలో 2021 లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అతని అనుచరులు చేసిన దౌర్జన్యం ఆగడాలకు ప్రశాంత్ పాటిల్ అనే నాకు టిఆర్ఎస్ ప్రభుత్వంలొ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేస్తున్న అక్రమాలను ఆగడాలను ప్రజా ధనం లూటీ చేస్తూ దోచుకుంటున్న తీరును అతని అనుచరులు చేస్తున్న దుర్మార్గాలను ప్రశ్నిస్తూ ప్రజలకు వివరిస్తే ఆయన అధికార దుర్వినియోగంతో అధికారులను బెదిరించి ప్రశాంత్ ఇల్లు కూల్చేసిన ఘటన తెలంగాణలో మర్చిపోలేని మచ్చగా మిగిలిపోయింది.మాజీ ఎమ్మెల్యే పేద ప్రజలకు భయభ్రాంతులకు గురిచేసి దగుల్బాజీ పాలనకు ప్రజలు తగిన షాస్తి చేసి తన్ని తరిమేసి ఇంట్లో కూర్చోపెట్టి ప్రజల ఉసురు పోసుకుంటే ఏం జరుగుతుందో ఓడించి చెప్పినారు ఇళ్లు కూల్చేస్తే ఆయన కుర్చీ కూల్చి న్యాయం గెలిపించారు 1994 లో దివంగత నేత మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి పేదలకు కాంగ్రెస్ హయాంలో గ్రామాల్లో ఇళ్లపట్టాలు పంచి పేద ప్రజలకు కలను సాకారం చేసిన తరుణంలో అప్పటి పట్టాలు పనికిరావని అధికారులను బెదిరించి తప్పుడు నిర్ణయాలు చేసి, కోర్టు స్టే ఉన్నా కూడా న్యాయస్థానాలను సైతం లెక్కచెయ్యకుండా దుర్మార్గంగా ఇళ్లను కూల్చిన దగుల్బాజీ మాజీ ఎమ్మెల్యే నీచ అత్యాచార రాజకీయ క్రీడలకు ఇదొక ఉదాహరణ 3 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవ్ రెడ్డి ఎంపీ సురేష్ షెట్కర్ బాధితులకు అండగా ఉంటామని చెప్పడమే కాకుండా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేసిన అన్యాయానికి గురైన బాధితునికి న్యాయం చేకూర్చి ఇందిరమ్మ ఇంటిని శాంక్షన్ చేసి అప్పటి ప్రభుత్వ అధికారులు చేసిన తప్పిదాలపై తగిన పూర్తిస్థాయి విచారణ చేపించి న్యాయం జరిపించి ఆదు కుంటారని ఇదే మంచి ఉదాహరణ అని తెలియచేస్తూ, కూల్చేసిన ఇంటిని మళ్ళీ నిర్మాణంకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వినోద్ పాటిల్ మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు

# ఈనెల 17న మెదక్ లో బీసీల రౌండ్ టేబుల్ సమావేశం

✦ యునైటెడ్ పూలే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నేతృత్వంలో సమావేశం ✦ ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కవిత హాజరు ✦ హక్కుల సాధనకై బీసీలు సంఘటిత ఉద్యమాలకు సిద్ధం
✦ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి : ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్



గజ్వేల్, మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో బీసీలు సంఘటిత ఉద్యమాలకు సిద్ధమవుతుండగా, ఈనెల 17వ తేదీన యునైటెడ్ పూలే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నేతృత్వంలో మెదక్ పట్టణంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ లబ్ధి పొందుతుండగా, జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని విమర్శించారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ ను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన సర్వాయి పాపన్న, పండగ సాయన్న, కొరవి కృష్ణస్వామి స్ఫూర్తితో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధికి అట్టడుగున నిలిచిన వెనుకబడిన వర్గాలు తెగింపుకు సిద్ధం ఆవుతుండగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీసీలకు 37 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింప చేసినట్లు గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్ని రకాల న్యాయం జరుగుతుందని భావించగా, మళ్లీ అన్యాయం అణచివేత పునరావృతం అవుతుండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించబోమని, పాలకులు బీసీలను మభ్యపెట్టడం కాకుండా హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కవిత హాజరు కానుండగా, పార్టీలకతీతంగా తరలిరావాలని వివరించారు. ఈ సమావేశంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ నేతలు విజయేంద్ర సాగర్, గోపు సదానంద్, కుమార స్వామి, నరసింహ, వంశరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**- సామూహిక వాసవి పారాయణం, కుంకుమార్చన**
**- గోమాతకు ప్రత్యేక పూజలు**





గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి మాత ఆలయం 37 వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు, ముందుగా సుప్రభాత సేవ అమ్మవారికి పంచామృత అభిషేకాలు గోమాతకు పూజలు అనంతరం అమ్మవారికి 54 లీటర్ల పాలతో అభిషేకం అనంతరం సామూహిక వాసవి పారాయణం కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదమంద చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్,పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయం గజ్వేల్ పట్టణంలో నిర్మించి 37 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వాసవి మాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అమ్మ కరుణాకటాక్షాలు ఉంటాయని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు శంకర్ పంతులు,ఆర్యవైశ్య నాయకులు అత్తెల్లి లక్ష్మయ్య, ఎర్రం శ్రీనివాస్, భద్రయ్య, నేతి శ్రీనివాస్, ఎన్ సీ సంతోష్, ఉప్పల కృష్ణమూర్తి, గంగిశెట్టి వెంకటేశం,మరియాల శ్రీనివాస్ గంగా రమేష్, సిరిపురం సత్యనారాయణ, సిద్ది నవీన్,కైలాస ప్రశాంత్ ఉమేష్,శ్రీహరి, ఉప్పల చంద్ర శేఖర్, గందే సంతోష్, వాసవి క్లబ్,సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కాజిపల్లి క్రషర్ లో విద్యుత్ షాక్ తో క్లీనర్, టిప్పర్ దగ్ధం



జిన్నారం మేజర్ న్యూస్:టిప్పర్ తో సహా క్లీనర్ సజీవ దహనమైన సంఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కాజీపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.సిఐ ఎం. రవీందర్ రెడ్డి పేర్కొన్న వివరాల ప్రకారం... బిల్వాని స్టోన్ క్రషర్ వద్ద శనివారం తెల్లవారుజామున టిప్పర్ అన్లోడ్ చేసే సమయంలో విద్యుత్ హై టెన్షన్ వైర్లకు హైడ్రాలిక్ తాకడంతో షాక్కు గురైంది. దీంతో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రామ్ సుజన్ (38) అనే క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఒక్కసారిగా చెలరేగిన మంటల్లో టిప్పర్ తో సహా క్లీనర్ దగ్ధమయ్యాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా ఉలిక్కిపడేలా చేసింది.









# ఇచ్చింది గోరంత, తవ్వింది కొండంత!

## ◆ వెంకటయ్య చెరువులో భారీగా అక్రమ మట్టితవ్వకాలు ◆ అధికారులు నిస్సహాయులా?



సదాశివపేట మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికండి గ్రామంలోని వెంకటయ్య చెరువులో నిబంధనలు పక్కనపెట్టి అక్రమ మట్టితవ్వకాలు బీకరంగా కొనసాగుతున్నాయి. గోరంత అనుమతులు తీసుకున్నవారే, కొండంత తవ్వకాలు చేస్తూ, చెరువును పూర్తిగా గుంతల మయంగా మార్చారు.

### ఇష్టం వచ్చినట్టు గోతులు...!

స్థానికుల సమాచారానికి అనుగుణంగా, కేవలం హైవే పనుల కోసం తక్కువ స్థాయిలో మట్టిని తీసుకునే అనుమతి మాత్రమే ఉన్నప్పటికీ, కాంట్రాక్టర్లు లక్షల్లో రూపాయల విలువైన మట్టిని భారీగా తరలిస్తూ, చెరువును నాశనం చేస్తున్నారు. పరిసర భూభాగం కూడా ప్రమాదకర స్థితిలోకి వెళ్లే ప్రమాదం కనిపిస్తోంది.

### చూస్తూ కూడా.. చూసినట్టు లేని అధికారులు

ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలు చూస్తూ చూసినట్టు లేవు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన శూన్యం. కొంతమంది నాయకుల ఉండటం వల్లే, ఈ అక్రమ తవ్వకాలు వెనుకీ ముందూ లేకుండా జరుగుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

ఈ తవ్వకాలు ప్రభుత్వాన్ని తీవ్ర ఆర్థిక నష్టంలోకి నెట్టాయి. రాయల్టీ కట్టింది గోరంత – తీసుకున్నది కొండంత. పర్యవేక్షణ లేకపోవడం వల్ల మట్టి ధర రూపంలో వచ్చే ఆదాయం నేరుగా ప్రైవేట్ గుట్టల్లోకి వెళ్తోంది.

### ఎమ్మార్వో స్పందన

ఈ విషయమై సదాశివపేట ఎమ్మార్వో మాట్లాడుతూ, "కలెక్టర్ ఆదేశాల మేరకు హైవే పనులకు మాత్రమే పరిమితమైన మట్టిని తీయాలని చెప్పాం. కానీ వాస్తవంగా అనుమతులను దాటి చెరువు గర్భాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. త్వరలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం" అని పేర్కొన్నారు.

### ప్రశ్నలే ప్రశ్నలు..!

అనుమతి ఉన్న మట్టికి, తవ్విన మట్టికి తేడా ఎవరు లెక్క పెట్టాలి?
చెరువును గుంతల మయంగా మార్చిన దానికి బాధ్యులు ఎవరు?
అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?
ప్రభుత్వ ఆదాయాన్ని మాయ చేసిన దందా ఎప్పుడు ఆగుతుంది?

### స్థానికుల డిమాండ్

"ఇది కేవలం మట్టితవ్వకం కాదు – ఇది చెరువుల ఉనికికి, భవిష్యత్ భూభాగానికి పెద్ద ముప్పు. అధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి," అని గ్రామస్థులు గళమెత్తుతున్నారు.



# తొలిసారి వచ్చిన జిల్లా ఇంచార్జ్ మంత్రికి ఘన స్వాగతం

## ◆ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెద్దాం
## ◆ ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందాలను బహిర్గతం చేద్దాం
## : డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి వివేక్ కు ఘన స్వాగతం




గజ్వేల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్వ వైభవం తేద్దామని ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో పాటు ఇన్చార్జి మంత్రిగా వివేక్ తొలిసారి గజ్వేల్ నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా రిమ్మనగూడ శివారులో డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి, డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంక్షారెడ్డిలను పార్టీ శ్రేణులు గజమాలతో సత్కరించారు. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న చారిత్రాత్మక పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ శ్రేణులు, నాయకులు సమిష్టి కృషితో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీల చీకటి ఒప్పందాలను బహిర్గతం చేద్దామని, అలాగే ఉమ్మడి మెదక్ జిల్లాలో బలంగా ఉన్న ఆ పార్టీలను ఎదుర్కొనేందుకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, భూభారతి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేద వర్గాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్, తెల్ల రేషన్ కార్డుల మంజూరి, ఖాళీ పోస్టుల భర్తీ తదితర అమలుతో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత గౌరవం దక్కుతుందని, వారికి స్థానిక సంస్థల ఎన్నికలు, నామినేటెడ్ పోస్టుల భర్తీలో అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. త్వరలో ఉమ్మడి జిల్లాలో పర్యటించి పార్టీ శ్రేణుల కష్టసుఖాలను తెలుసుకోవడంతో పాటు కాంగ్రెస్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి, గజ్వేల్, కొండపాక, వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, మాజీ ఎంపీపీలు నిమ్మ రంగారెడ్డి, సయ్యద్ సలీం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రవీందర్ గుప్త, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, లింగారావు, కనకయ్య గౌడ్, నేతలు సుఖేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, గణేష్ యాదవ్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త, కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, జంగం రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీడీవో సంగ్రామ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట మండలంలోని రాంరెడ్డిపేట్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మండల అభివృద్ధి అధికారి సంగ్రామ్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూర చేస్తుందన్నారు అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో సంగ్రామ్ మాట్లాడుతూ మరో రెండు మూడు రోజుల్లో మంజూరైన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయిస్తామన్నారు సొంతిటి నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మన్నె కృష్ణ పంచాయతీ సెక్రెటరీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో కలకలం

### - ఆసుపత్రి ముందు మూడు నెలల చిన్నారి మృతదేహం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డిలో హృదయాన్ని కలచివేసే ఘటన వెలుగు చూసింది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి గేటు ముందు ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు మూడున్నర నెలల ఆడ శిశువు మృతదేహాన్ని వదిలేసి అక్కడి నుంచి అదృశ్యమయ్యారు. ఆసుపత్రి సిబ్బంది అనుమానాస్పదంగా మృతదేహాన్ని గమనించి వెంటనే సంగారెడ్డి పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని మార్చురీకి తరలించారు.

పట్టణ సీఐ రమేష్ మీడియాతో మాట్లాడుతూ, కేసు నమోదు చేశామని, ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలిస్తున్నామని చెప్పారు. మృత శిశువును అక్కడ వదిలినవారి వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

ఈ దారుణ ఘటనకు కారణమైన వారు ఎవరు? చిన్నారి మరణానికి గల అసలు నేపథ్యం ఏమిటి? ు అన్నది ప్రస్తుతం పోలీసుల దర్యాప్తులో భాగంగా ఉంది. జిల్లావాసులను కలవరపెడుతున్న ఈ సంఘటనపై మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి అయ్యే అవకాశం ఉంది.

## మహిళపై లైంగిక దాడి

### -కంది గ్రామంలో మామిడితోట వద్ద దారుణం

కంది సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లాలోని కంది గ్రామ పరిధిలో మంగళవారం సాయంత్రం మహిళపై జరిగిన లైంగిక దాడి కలకలం రేపింది. సాయంత్రం 6 గంటల సమయంలో నడుచుకుంటూ వెళ్తున్న మహిళను ఓ వ్యక్తి బలవంతంగా సమీప మామిడితోటకు లాక్కెళ్లి, కట్టెతో కొట్టి భయపెట్టి గాయపరిచాడు. అనంతరం ఆమె బట్టలు చింపి, మానభంగానికి పాల్పడ్డాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, అదే నిందితుడు నెలరోజుల క్రితం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమెను ఇంటికి తీసుకెళ్లి బలవంతంగా శారీరకంగా మేళవించినట్టు తెలిపారు.

సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. పి. రవీందర్ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసు వర్గాలు తెలిపాయి. సంఘటన నేపథ్యంలో గ్రామస్థుల్లో భయాందోళన నెలకొంది.